# సమకాలీనం

కథావిమర్శ

ఎ.కె. ప్రభాకర్



# సమకాలీనం

## కథావిమర్శ

ఎ.కె. ప్రభాకర్

స్నేహ సాహితీ సంస్థ
హైదరాబాద్

2013

Samakaaleenam

*- Critical Analysis on Telugu Short Story*

By A.K. Prabhakar

First Edition : September 2013

Copies : 1000

DTP : Aravind, Pavan & Nirmala

Cover Design : Sita - 'Akshara Creators'

*A Publication of*
Spruha Saahitee Samstha, Hyderabad

*For Copies :*
Spruha Saahitee Samstha,
1-8-702/33/20A,
Padma Colony, Nallakunta,
Hyderabad- 44.
*and*
In all the Leading Book Stalls

Printed at :
karshak Art Printers,
40, APHB, Vidyanagar, Hyd-44.
Ph: 040-27618261

*For Suggestions :*
A.K. Prabhakar
B-205, Solanki's Gulmohar,
Brahmanwada, Begumpet,
Hyderabad - 500016
Ph: 040-27761510
Email ID : drakprabhakar@gmail.com

Price : ₹ 150

# విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనాడులను ఉత్తేజపరిచే సమాలోచన – కేతు విశ్వనాథరెడ్డి | | v |
| 1. | సంక్షుభిత జీవనదృశ్యాలు | 1 |
| 2. | ముక్త | 10 |
| 3. | వెలుగునీడలు చూపే బి.ఎస్. రాములు కథలు | 16 |
| 4. | స్త్రీ స్వేచ్ఛను ఉన్నతీకరించిన 'రెక్కలున్న పిల్ల' | 22 |
| 5. | జీవనపోరాటాన్ని తాత్త్వీకరించిన మహాశ్వేతాదేవి కథలు | 26 |
| 6. | జీవితాన్ని చూసినవాడి కథలు | 31 |
| 7. | దేశభక్తిని గెలిచిన 'నల్లగుర్రపునాడా' | 34 |
| 8. | చిన్న పరిశ్రమలు – పెద్ద చేపలు | 40 |
| 9. | సమకాలీన భారతీయ కథలు | 44 |
| 10. | నేటి తరానికి బీనాదేవి 'కథలు – కబుర్లు' | 48 |
| 11. | తీరంతాకని కథాతరంగాలు | 52 |
| 12. | గ్లోబలైజేషన్‌ని ప్రతిఘటిస్తూ పదునెక్కుతున్న తెలుగు కథ | 56 |
| 13. | సంక్షుభిత సందర్భంలో 'వేపచెట్టు' | 63 |
| 14. | మానవహక్కులపై 'జులుం'ని నిరసించే కథలు | 67 |
| 15. | ప్రాంతీయ నిర్దిష్టతకు పాదు 2003 తెలంగాణ కథ | 71 |
| 16. | స్త్రీ ప్రతిఘటనలో ప్రశ్నల పెనుకేక | 77 |
| 17. | సమకాలీన రాజకీయాలపై ఆగ్రహప్రకటనలు | 81 |
| 18. | భక్షక న్యాయంపై 'రెప్పవేయని కన్ను' | 84 |
| 19. | ఒక న్యాయమూర్తి కన్‌ఫెషన్ | 88 |
| 20. | ప్రాంతీయ సాహిత్య చరిత్రకి దోహదం చేసే కథలు | 94 |
| 21. | కథా వి'చికిత్స' | 98 |

22. ఒక ఉనికి, అనేక ముఖాలు 110

23. ఉదారవాద మానవీయత దృక్పథాన్ని ఎత్తిపట్టిన కథ 115

24. ఖాళీలను పూరించే దిశగా కథ 122

25. వస్తు శిల్పాల సమన్వయమార్గంలో పాపినేని కథలు 127

26. ఒక తరం మరొక తరంతో చేస్తున్న
నిరంతర సామూహిక సంభాషణ 156

27. చలి వడికించే శైశిరకాలం 161

28. ఒక సత్యావిష్కరణ ప్రయత్నంలో... 170

29. దక్కనీ సుస్వరాల గుబాళింపు 183

30. ఆకుపచ్చ సంతకం 189

# సంక్షుభిత జీవనదృశ్యాలు

***సాహిత్యసృజనని సామాజిక బాధ్యతగానూ, ఆచరణగానూ గుర్తెరిగిన రచయితల సంఖ్య తెలుగులో తక్కువేంకాదు. మిగతా సాహిత్య ప్రక్రియల్ని అటుంచితే తెలుగులో కథానిక మాత్రం ఒక బలీయమైన, మహోన్నతమైన సామాజిక ఆచరణలో భాగంగానే పుట్టింది. ఆనాటి గురజాడ నుంచీ నేటి వరకూ ప్రపంచ భాషల్లో ఏ సాహిత్యంతోనూ తీసిపోని ఉత్తమమైన కథలు తెలుగులో వచ్చాయి.***

కవిత్వం స్తబ్ధుగా ఉన్నరోజుల్లో సైతం కథే ముందుకు వచ్చి సాహిత్యవిలువల్ని కాపాడగలిగింది. ఆ సందర్భాల్లోనే కా.రా మాష్టారి 'యజ్ఞం' లాంటి కథలు, రా.వి.శాస్త్రి 'సారాకథలు' కవిత్వం కంటే కథే పదునైంది – అని కూడా నిరూపించాయి. ఇటీవల కొద్దికాలంగా తెలుగులో కవిత్వం వెనకబడి కథముందంజ వేసింది. ఏ స్త్రీవాద కఠోర షడ్జమాలో, దళిత పులుల గాండ్రింపులో మినహా సంక్షుభిత సామాజిక చిత్రాన్ని కథలే ఆవిష్కరించగల్గుతున్నాయి.

కరువు రక్కసి కోరల్లోనూ – రాజకీయ గూండాల వైయక్తిక సైన్యం బాంబుల విషసంస్కృతిలోనూ చిక్కుకొన్న రాయలసీమ నుంచీ, చావు – బతుకుల పోరాటంలో అనుక్షణం తల్లడిల్లుతున్న కల్లోల తెలంగాణా పల్లె పొత్తిళ్ళలోంచీ, గిరిజన తండాల్లోంచీ, రాకాసి బొగ్గు పొరల్లోంచీ ఎందరో కొత్త కథారచయితలు పుట్టుకొచ్చారు. వీళ్ళందరికీ కథ రాయడం సరదాకాదు – వినోదంకాదు కాలక్షేపం

అంతకన్నా కాదు. కథ అంటే వాస్తవ జీవిత చిత్రణ అని ఈ రచయితలు నమ్ముతున్నారు. జీవితంలోని కష్టాలూ – కన్నీళ్లూ, ఆశలూ – ఆక్రోశాలూ, బాధలూ – భయాలు, ఉద్రేకాలూ – ఉద్వేగాలు – వీటన్నిటినీ, మొత్తం జీవన పోరాటాన్ని యథాతథంగా చిత్రించడంతోనే యీ రచయితలు ఆగిపోవడం లేదు. వీటి వెనక ఉండి నడిపించే శక్తుల్ని మనముందుంచుతున్నారు. రోజురోజుకీ ధ్వంసమైపోతున్న మానవీయ విలువల గురించి ఆవేదన చెందుతున్నారు. మనిషిని గురించి ఆలోచిస్తున్నారు. మెరుగైన జీవితాల కోసం తపన చెందుతున్నారు. ఇదిగో – ఆ కోవకే చెందిన రచయిత ఆడెపు లక్ష్మీపతి. రాకాసి బొగ్గు గనుల నేపథ్యం నుంచీ, గల్లీదాదాగిరీ స్వైరవిహారం చేసే పారిశ్రామిక వీధుల్లోంచీ, సెమీఅర్బన్ సంస్కృతిలో నెలకొన్న అరాచక స్నేహాలనుంచీ, జేమ్స్‌జాయిస్, వర్జీనీయా వుల్ఫ్, టాల్‌స్టాయ్, మామ్, కుష్వంత్‌సింగ్, అబ్బాస్, ముల్కరాజ్ ఆనంద్ మొ॥ విదేశీ, స్వదేశీ కలాల మీదుగా నడిచొచ్చిన రచయిత – ఆడెపు లక్ష్మీపతి.

‘‘అంతరంగంలో ఆశలు, అవసరాలు, ఆశయాలు కాట్ల కుక్కల్లా పోట్లాడుకుంటున్నప్పుడు. జీవితానికి అర్థమేమిటా అని అసంఖ్యాక పర్యాయాలు వాపోయినప్పుడు.... సమాధానం దొరకని క్లిష్ట పరిస్థితి కత్తిగాటులా సలిపినప్పుడు – ఏదో ఉపశమనాన్ని వెతుక్కునే వెర్రిప్రయత్నంలో మనిషిని సంఘర్షణపూరిత వాతావరణం నుండి విముక్తం చేసే ప్రత్యామ్నాయ సామాజిక పరిస్థితుల కోసం, స్వేచ్ఛాయుత సమాజ పురోగమనానికి మార్గం వేసే సాంస్కృతిక విలువలకోసం మనస్సు తల్లడిల్లినప్పుడు’’ – లక్ష్మీపతి రాసిన 17 కథల సంపుటి ‘నాలుగుదృశ్యాలు’. ఇందులో కథలన్నీ సంక్షుభిత జీవనదృశ్యాలు. అవి నాలుగు కాదు – అనేకాలు – అసంఖ్యాకాలు. ‘మనిషి పరాయీకకురణ.... అమానవీకరణకు గురౌతున్న రక్తసంబంధాలు, పురుషాహంకార కోరల్లో చిక్కి విలవిల లాడుతున్న స్త్రీక్షోభ, రాజకీయ మానవాస్త్రాలదెబ్బకు కుంగిపోతున్న బక్కమనిషి వేదన; రాజ్యహింసని వ్యతిరేకిస్తున్న సామాన్య పౌరుని మనోగతం, బాల్యానికి దూరమౌతున్న పసిపిల్లల ఆర్తి’ – ఈ కథల్లో వస్తువు.

తెలంగాణా రచయితల కథల్లో వస్తువు గొప్పదేగానీ – శిల్పరీత్యా ఆ రచయితలు పరిణతి చెందలేదు – అన్న అపవాదు ఒకటి ఒకప్పుడు విమర్శకుల్లో ఉండేది. వారి భాష విషయంలో కూడా కొందరికి అపోహలు – ప్రిజుడీస్. అయితే అదంతా బతుకుపోరునీ – వేదనాభరితమైన తండ్లాటనీ, మొత్తం సమాజంలోని కల్లోలాన్నీ తమ రచనల్లో ప్రతిఫలిస్తున్న యీ రచయితల్ని రూపవాదులు ఒక మూసలోకి ఇమడ్చాలని ప్రయత్నించడం తప్పమరేంకాదు. లక్ష్మీపతి కథలు విమర్శకులకు ఆ అవకాశం కూడా ఇవ్వవు. వస్తువూ – రూపమూ పడుగూ పేకల్లా కలిసిపోయి ఉంటాయనడానికి అతని కథలు మంచి ఉదాహరణలు. 'రాబందులు (1988) నుండి 'నాలుగుదృశ్యాలు' (1997) వరకూ కథని చెప్పే పద్ధతిలో – నిర్మాణంలో లక్ష్మీపతి పొందిన పరిణతి ఒక్కోసారి అబ్బురపరుస్తుంది. ఈ సంపుటిలో జీవన్మృతుడు (1955 విపుల కథల పోటీలో మొదటి బహుమతి పొందిన కథ), తిర్యగ్రేఖ (1996 జూన్ సాహిత్యనేత్రం కథల పోటీలో రెండవ బహుమతి), ముసల్దాని ముల్లె (1993), వ్యభిచారం (1997), నాలుగుదృశ్యాలు (1997) లాంటి కథలు వస్తువు రీత్యా – శిల్పం రీత్యా ఉత్తమోత్తమ కథలు.

ఒకానొక 'పనిమనిషి కొడుకు ఇంట్లో పనిమనిషిని పెట్టుకొనే దొరస్థాయికి ఎదిగి ఖాయిలా పడ్డ ప్రభుత్వరంగ పరిశ్రమలో ఇంజనీరు వృత్తి వదులుకొని తల్లి పేగును తెంపుకొని ఎడారి దేశాల ఎండమావుల వెనక పరుగెత్తే క్రమంలో అనుభవించిన మానసిక వేదనని చైతన్య స్రవంతి ధోరణిలో విశ్లేషించిన కథ 'జీవన్మృతుడు'.

గత ఏడు సంవత్సరాలుగా దేశంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు ప్రజల జీవితంలో పెనుమార్పులు తెచ్చాయి. షేర్‌మార్కెట్ మాయాజాలం సామాన్యరైతుల ఎముకల్లోని మూలుగును కూడా పెట్టుబడిగా మార్చగలిగింది. 'ఈజీమనీ' కోసం వెంపర్లాట మొదలైంది. ప్రభుత్వరంగ సంస్థల్ని నష్టాల ఊబిలో దిగేసి ఖాయిలా పడే పరిస్థితిని కల్పించేదిశగా ప్రైవేటైజేషన్ పకడ్బందీగా కొనసాగుతోంది. మల్టీఛానళ్ళద్వారా సాంస్కృతిక దాడి మనమూలాల నుంచి మనను వేరుచేయడమే

కాక మనుషుల్ని నిర్వ్యాపారులుగానూ – నిర్వీర్యులుగానూ చేస్తుంది. విస్తరిస్తున్న కన్స్యూమరిజం ప్రజల్ని వస్తువ్యామోహశ్లేష్మంలో పడ్డ ఈగలుగా మారుస్తుంది. డబ్బు సంబంధాలు తప్ప మానవ సంబంధాలన్నీ ధ్వంసమై పోతున్నాయి. విలువలు తల్లకిందులయ్యాయి. మన స్వప్నప్రపంచం దగ్ధమైపోతోంది. జీవితంలో అనుక్షణం అభద్రత వేటాడుతోంది.

ఈ సంక్షోభాన్నంతటినీ ఒక కతలోకి ఊదడానికి చైతన్యస్రవంతి టెక్నిక్‌ని ఎన్నుకొన్నాడు రచయిత. ప్రభుత్వరంగంలోని ఓ పెద్ద రసాయనాల కర్మాగారంలో ప్లాంటు ప్రోసెస్‌ను నియంత్రించే ఆపరేటర్‌గా, చార్జిమన్‌గా, షిఫ్టు ఇన్‌ఛార్జిగా, అసిస్టెంటు ఇంజనీరుగా ఇరవై సంవత్సరాల సర్వీసున్న ఉద్యోగి యంత్రంలో యంత్రంగా మారిపోతాడు. పంపు, కంప్రెసర్ల, టర్బయిన్ల భ్రమణగతులే అతని వివిధ శరీరాంగాల కదలికలు. అతని ఒంట్లో రక్తప్రసరణ, ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, మెదడులో కదిలే ఆలోచనాతరంగాలు అన్నీ యంత్రంతోనే ముడివడి ఉన్నాయి. తన రక్తాన్ని పిండి పెంచి పెద్ద చేసిన తల్లి బొగ్గుగనుల్లో పన్జేస్తున్న తమ్ముడి దగ్గర అతని చివరి చూపుకోసం ఎదురుచూస్తూ ఉంటుంది. కానీ అతని వైవాహిక జీవన రాగానికి తానే సంగీత నిర్దేశకురాలిగా వ్యవహరిస్తూ – సణుగుతూ, విసుక్కుంటూ, గొణుక్కుంటూ, బెదిరిస్తూ నడిపిస్తోన్నభార్య – అవినీతితోనూ, ఆశ్రితపక్షపాతాలతోనూ, అన్ని రకాల ఎగోలతోనూ – బ్యూరాక్రసీతోనూ కంపెనీని మూతపడే స్థితికి తీసుకువచ్చిన అధికారులు – వాటికి వ్యతిరేకంగా పోరాడి స్థూపాలుగా నిలచిన అమరవీరులు – బ్యాంక్ ఎకౌంటులూ – లోనులూ – కిస్తులు – వడ్డీలు వీటన్నింటినీ తెంచుకొని – తెంచుకోలేక గోల్డెన్ షేక్ హేండ్ తీసుకొని అదేదో అరబ్బు దేశానికి దాసుడిగా వలసపోతున్న అతని అంతరంగమథనాన్ని మార్నింగ్ వాక్‌లోకి, ఒక అరగంటో/గంటో పరిధిలోకి 'మోనోలాగ్' రూపంలోకి ఇమిడ్చిన లక్ష్మీపతి కథా కథన నైపుణ్యం ఇటీవలి కాలంలో మనం చూళ్ళేదు. అల్లప్పుడెప్పుడో శ్రీశ్రీ, బుచ్చిబాబు, రావిశాస్త్రి, నవీన్‌లు ఎంతో చాకచక్యంగా వాడుకొన్న చైతన్య స్రవంతి టెక్నిక్‌ని లక్ష్మీపతి ఇదిగో మళ్ళీ అత్యాధునిక మానవుడి కల్లోల హృదయాన్ని ఆవిష్కరించడానికి బలంగా ఉపయోగించారు. ఇందులోని పాత్రకి పేర్లేదు – అతను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2109**

* * *